అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
బుధవారం 09 ఆగస్టు 2023

మహిళల సంరక్షణకే షీ టీం



బజార్‌హత్నూర్ : మహిళల సంరక్షణకే షీటీం పనిచేస్తుందని ఏఎస్ఐ సునీత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళ చట్టాలపై అవగాహన, టోల్ ఫ్రీ నెంబర్, క్యూఆర్ కోడ్ వినియోగం, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్, సెల్‌ఫోన్ వాడకం, సోషల్ మీడియా అకౌంట్ వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర ప్రత్యూష, పాఠశాల చైర్మన్ లలిత, హెడ్ కానిస్టేబుల్ సత్య మోహన్, ఏహెచ్‌జి విజయ, పాఠశాల సిబ్బంది హన్మండ్లు, ఆర్టీపీ ప్రసాద్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థి మృతికి సంతాపం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



నీట మునిగి చనిపోయిన వైద్య విద్యార్థి ప్రవీణ్ రాథోడ్‌కు సంతాపం ప్రకటించారు. మంగళవారం రిమ్స్ ఆడిటోరియంలో సంతాప సభ నిర్వహించి వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు నివాళ్లు అర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌తోపాటు పలువురు వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-బేల

వారం రోజులుగా అంధకారంలో ఉన్న మండలంలోని కడ్కి గ్రామంలో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం బేల సబ్‌స్టేషన్ లైన్‌ఇన్‌స్పెక్టర్ పురుషోత్తంకు గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రూపేష్‌రెడ్డి మాట్లాడుతూ అంధకారం ఏర్పడడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియకుండా ఉందన్నారు. వారం క్రితం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో ప్రజలు కరెంట్ లేక అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు, జిల్లా యంత్రాంగం స్పందించి కడ్కి గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయన వెంట ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మడావి చంద్రకాంత్, పాండు, గణపతి, హుస్సేన్ ఉన్నారు.

బాధితులకు ఆర్థికసాయం అందజేసిన శ్రీహరిరావు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పొట్టపెల్లి-కే గ్రామానికి చెందిన గుండం రఘు ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకులు శ్రీహరిరావు మంగళవారం గ్రామానికి వెళ్లి బాధితున్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే మండల కేంద్రానికి చెందిన లక్కల పోసులు ఇటీవల మోకాలి ఆపరేషన్ చేసుకోగా బాధితున్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఈటెల శ్రీనివాస్, ఒడ్నాల రాజేశ్వర్, సమ్మెట రవి, కోమటి రమణ, పోతుగంటి సాయన్న, చందలి నర్సన్న పాల్గొన్నారు.

తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిని శిక్షించాలి

నవతెలంగాణ-జైపూర్

పోర్జరీ సంతకాలతో ఫిర్యాదు చేసి దుబ్బపల్లి ముంపు భూముల నోటిఫికేషన్ రాకుండా అడ్డుపడిన వ్యక్తిని చట్టపరంగా శిక్షించాలని రామారావుపేట్ గ్రామానికి చెందిన చిప్పకుర్తి వెంకటేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ గని విస్తరణలో భాగంగా ముంపుకు గురవుతున్న దుబ్బపల్లి గ్రామం నుండి తప్పుడు మార్గంలో పరిహారం పొందడానికి ప్రయత్నించిన కుర్రె లింగేష్ పోలీసుల ఎదుట నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. సింగాపూర్ గ్రామానికి చెందిన లింగేష్ గతంలో సింగాపూర్ నుండి పరిహారం పొంది, ప్రస్తుతం రామారావుపేట్ పంచాయతీ దుబ్బపల్లి నుండి పరిహారం పొందడానికి ప్రయత్నించి విఫలమైనట్లు తెలిపారు. దుబ్బపల్లిలో కొనుగోలు చేసిన ఇంటిని చూపించి రెవెన్యూ అధికారులను తప్పుదో పట్టించే ప్రయ్నం చేసిన తీరును పోలీసుల సమక్షంలో ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే సర్వే పూర్తి చేసిన అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉండగా లింగేష్ చిప్పకుర్తి వెంకటేష్‌తో పాటు మరి కొందరి సంతకాలు పోర్జరీ చేసి నోటిఫికేషన్ విడుదలకు అడ్డుపడ్డట్లు తెలిపారు. పోస్టాఫీసులో ఫిర్యాదు పోస్టు చేస్తున్న సమయంలో రికార్డైన సీసీ ఫుటేజ్ ద్వారా లింగేష్ తప్పుడు ఫిర్యాదు చేసినట్లు గుర్తించి పోలీసుల ఎదుట హాజరుపర్చినట్లు తెలిపారు. నేరం చేసినట్లు అంగీకరించిన లింగేష్‌ను చట్టపరంగా శిక్షించాలని, ఆయనకు సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదు

కౌటాల : ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ మధుకర్ తెలిపారు. మండలంలోని గుండాయిపేట్ గ్రామానికి చెందిన ఎల్ములె సాయిరాంపై అదే గ్రామానికి చెందిన నగపురి శంకర్, నగపురి పంకజ్, నగపురి సందీప్ సాయిరాంను హత్య చేయడానికి సోమవారం రాత్రి తీవ్రంగా కొట్టారు. ప్రకృతివనం వెనకాల బావిలో పడేశారు. సాయిరాం శంకర్ కూతురిని ప్రేమించాడనే నెపంతో ఎలాగైనా చంపేయాలని పన్నాగం పన్ని దాడి చేసి కొట్టి బావిలో పడేశారు. సాయిరాం ఎలాగోలా బావిలో నుండి పైకివచ్చి తల్లిదండ్రులకు తెలపడంతో తండ్రి ఎల్ములె గణపతి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

జన్నారం : బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఉట్నూర్ జడ్పిటిసి, కాంగ్రెస్ రాష్ట్ర క్యాంపియన్ కమిటీ మెంబర్ చారులత రాథోడ్ అన్నారు మంగళవారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో ముంబైలో మృతి చెందిన సంకే అనంతి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఆమె వెంట యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఇమ్రాన్, కాంగ్రెస్ మండల నాయకులు సక్రు నాయక్, తిరుపతి నాయక్, రవి నాయక్, కలీంపాషా, సీనియర్ నాయకులు, ప్రేమ్‌కుమార్, సాయి ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంల ధర్నా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎంపీహెచ్ఏ పోస్టుల భర్తీ కోసం ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయడంతోపాటు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన బాట పట్టారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నవీన్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1520 పోస్టుల భర్తీకి పరీక్ష నిర్వహించి సెలక్ట్ చేయబోతోందన్నారు. దీంతో కాంట్రాక్టు ఉద్యోగులు కూడా పరీక్ష రాయాల్సి వస్తోందని, మెరిట్ వస్తేనే సెలక్ట్ అయ్యే పరిస్థితి నెలకొందన్నారు. సర్వీసుకు 20మార్కులు వెయిటేజి ఇచ్చినా ప్రయోజనం ఉండదన్నారు. 20సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, గతంలో డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్, మెరిట్ ప్రకారం ఎంపికై విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. మళ్లీ పరీక్ష రాయమనడం న్యాయం కాదన్నారు. ఇప్పటికే చాలా మందికి ఏజ్ బార్ అయ్యిందన్నారు. వీరిని ఖాళీ పోస్టులలో సీనియారిటీ ప్రకారం రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలన్నారు. అలాగే ఇతర జీతభత్యాలు, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్, లింగాల చిన్నన్న, ఏఎన్ఎంలు పుష్ప, తులసీ, శ్రీవాణి, జ్యోతి, అమృత పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని
12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీ, ధర్నాలు

నవతెలంగాణ - హాజీపూర్

సీపీఎస్ రద్దుతో పాటు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీ, ధర్నాలు చేపట్టనున్నట్టు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నాయకులు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ భాగస్వామ్య సంఘాల నాయకులు, కలిసొచ్చే సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు గోళ్ళ రామన్న, గుర్రాల రాజావేణు, ఆశంపల్లి రమేష్, మోతె జయకృష్ణ, జాడి రాజన్న, లక్ష్మన్, కిరణ్, శ్రీనివాస్, తిరుపతి, కిరణ్ కుమార్, బారిక్ రావు, వాహిద్, కుమార్, పొచ్చన్న పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఈ నెల 12న జిల్లా కేంద్రంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని స్టీరింగ్ కమిటీ నాయకులు మేడి చరణ్‌దాస్, వైద్య శాంతికుమారి, దుర్గం విస్తారు కోరారు. మంగళవారం స్థానిక బాలభారతి ఉన్నత పాఠశాలలో ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ నెంబర్ 317 ద్వారా స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, నియామకాలు పూర్తి చేయాలని, పీఆర్‌సీ ప్రకటించి, మధ్యంతర భృతి విడుదల చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం వర్తింపచేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే తదితర డిమాండ్లతో 12న ఉదయం పది గంటలకు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్, ఎస్సీ,ఎస్టీ యూనియన్, డీటీఎఫ్ బాధ్యులు జాడి కేశవ్, మహిపాల్, బాలకృష్ణ, వర్ణ, లావణ్య, కరిష్మా, ఫర్హీన్ పాల్గొన్నారు.





క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- 9,10న మహా పడావ్ విజయవంతం చేయాలి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్



నవతెలంగాణ-కడెం

కేంద్ర కార్మిక విధానాలను ప్రతిఘటించి క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. ఆగస్ట్ 9,10 తేదీల్లో యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మహాపడావ్ చేపట్టనున్నట్టు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో దీనికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంభిస్తోందన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. 2015లో నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో పేర్కొన్న విధంగా కనీస మద్దతు ద్వారా హామీ నేటికీ అమలు కాలేదని తెలిపారు. నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య సంరక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను క్రూరంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తిరిగి 12గంటల పని విధానం అమల్లోకి తీసుకురావడానికి యత్నిస్తోందన్నారు. సుమారు 40కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులు లేబర్ కోడ్లతో అనాథలుగా మారనున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కీంలోని కోటి మంది స్కీం వర్కర్లు ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే స్థితి లేదన్నారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగ నమ్ముతోందన్నారు. దీనివల్ల రాబోయే కాలంలో ప్రజలు సౌకర్యాల కోసం వేలాది రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు అప్పజెప్తోందని తెలిపారు. ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యోగ భద్రత, హక్కులకు కార్మిక లోకం సమాయత్తం కావాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు గోవింద్, మహేష్, నర్సయ్య, రాములు, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎస్పీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మిల్లు స్టాఫ్ గేటు ముందు కార్మిక దీక్ష చేపట్టారు. దీనికి ఎస్పీఎం నెగోషియేషన్ కమిటీ సంఘీభావం తెలిపింది. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఈ దీక్ష సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ మిల్లులో గతంలో పని చేసిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా యాజమాన్యం స్థానికేతరులకు పెద్ద పీట వేసిందని అన్నారు. గతంలో పని చేసిన పర్మినెంట్ కార్మికులను కూడా పూర్తి స్థాయిలో యాజమాన్యం పనిలోకి తీసుకోకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. గత అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే కోనప్ప, మంత్రి కేటీఆర్ కాంట్రాక్టు కార్మికులకు రూ. 35 వేలు ఇస్తానన్న హామీ ఇప్పటి వరకు నెరవేరలేదని అన్నారు. మిల్లులో కనీసం క్యాంటిన్ సౌకర్యం లేక కార్మికులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించడంతో పాటు కార్మికులకు వైద్యసేవలు అందించే ఈఎస్ఐ ఆసుపత్రిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజులలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్‌రావు, ఎస్పీఎం నెగోషియేషన్ కమిటీ అధ్యక్షులు సూర్యప్రకాష్, జాన్‌ప్రకాష్, నాయకులు గోలెం వెంకటేష్, మాచర్ల శ్రీనివాస్, వీరభద్రచారి, ఎం అశోక్ పాల్గొన్నారు.

ఉద్యమాలకు ఊపిరి పోసిన గద్దర్

- రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నివాళులు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రజా గాయకుడు గద్దర్ ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోశాడని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన గద్దర్ చదువుకుంటున్న రోజుల్లోనే విప్లవ సాహిత్యానికి ఆకర్షితుడూ సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జయదేవ్ అబ్రహం, సభ్యులు ఎం సుభాష్, ఎఎస్ఆర్ మూర్తి, అల్లి రాజయ్య, బి నర్సయ్య, యు నారాయణ, వి బాపు, షేక్ మహబూబ్, కె నర్సయ్య, లింగయ్య, అన్వరుద్దీన్, శీనయ్య, మార్త సత్యనారాయణ, రాజారాం, వెంకటయ్య, షణ్ముఖచారి, వి రామయ్య పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-బోథ్

యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో యువకులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని 32గ్రామపంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందన్నారు. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడానికి కేసీఆర్ క్రీడలకు ప్రాధాన్యత నిస్తున్నారని తెలిపారు. యువత అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుశీల్‌రెడ్డి, ఎంపిఓ జీవన్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, కదం ప్రశాంత్, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పంట పొలాలకు రోడ్డు నిర్మాణం



నవతెలంగాణ-జైపూర్

మండలంలోని షెట్‌పల్లి శివారు రైతుల సౌకర్యార్థం పంట పొలాల మీదుగా రోడ్డు నిర్మించారు. రైతుల ఇబ్బందులను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు సర్పంచ్ మేడి రవి తెలిపారు. గతంలో పంట పొలాలకు వెళ్లాలంటే రైతులకు ఇబ్బందులుండేవి. ఎంతో కాలంగా రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు రోడ్డు ఏర్పాటుతో సౌకర్యంగా ఉందన్నారు. రూ.14లక్షల అంచనా వ్యయంతో షెట్‌పల్లి గ్రామ శివారు నుండి పంట పొలాల మీదుగా మెటల్ రోడ్డు నిర్మాణం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు.

ఎండీఎం కార్మికులకు చీరల పంపిణీ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సద్గురు శ్రీ మధుసూధన్‌సాయి 44వ పుట్టిన రోజు సందర్భంగా శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు 1700లు చీరలు రాగా, డీఈఓ అశోక్ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలకు చీరలు పంపిణీ చేశారు. కాగజ్‌నగర్‌లోని ఎయిడెడ్ పాఠశాల అయిన బాలభారతి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు మంగళవారం చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సమన్వయకర్తలు రఘువీర్‌సింగ్, బట్టు మల్లేశం, సభ్యులు లక్ష్మణ్, శివశంకర్, ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, యాజమాన్య ప్రతినిధులు ఖాజా మొయినొద్దీన్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా గుడాల అనీష్



బోథ్ : మండలంలోని సొనాల గ్రామానికి చెందిన గుడాల అనీష్‌ను యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం జిల్లా అధ్యక్షులు సాయిచరణ్‌గౌడ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అనీష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. యువజన కాంగ్రెస్‌ను జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

జ్యోతిబాపూలే దంపతుల జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహాత్మ జ్యోతిరావు పూలే, భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే దంపతుల జీవిత చరిత్రపై తెలంగాణ సాహిత్య అకాడమీ వారు ప్రచురించిన పుస్తకాలను అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర కార్యాలయం ఆదిలాబాద్‌లో ఉచితంగా అందించబడతాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుస్తకాల కోసం సాహితీ ప్రేమికులు, బహుజనవాదులు మాలీ మహా సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డెగూరే విజయ్ 9182726300 నెంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ

అనుదినం జనస్వరం

www.navatelangana.com

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్

బుధవారం 09 ఆగస్టు 2023

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గద్దర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రజా యుద్ధనౌక అమరుడు గద్దర్‌కు ఖానాపూర్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్, భారత నాస్తిక సమాజం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ బొమ్మెన రాజ్ కుమార్, అడ్వకేట్, ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ పాష, మడావ్ అంకుశరావు, ఏఐపీకేఎస్ జిల్లా నాయకుడు నాయకులు, మోహన్, మున్వర్ అలీ పాల్గొన్నారు.

ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీఆర్ఎస్ యువ నాయకుడు జోగు మహేందర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగానే జోగు యువసేన ఆధ్వర్యంలో రిమ్స్‌లోని పిల్లల వార్డులో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులోని చిన్నారులకు, ఇతర పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, దుర్గం ట్రస్ట్ చైర్మెన్ శేఖర్, చిన్న, అభిలాష్, కృష్ణ, రాకేష్ ఉన్నారు.

దుర్గం ట్రస్ట్ ఆధ్వర్యంలో...

బీఆర్ఎస్ యువ నాయకులు జోగు మహేందర్ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక దుర్గం ట్రస్ట్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.

స్పౌజ్ టీచర్లకు ఇచ్చే పది పాయింట్లను రద్దు చేయాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్ర ప్రభుత్వం స్పౌజ్ టీచర్లకు ఇచ్చే పది పాయింట్లను రద్దు చేయాలని నాన్ స్పౌజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి సుభాష్ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పౌజ్ టీచర్లకు అదనంగా ఇచ్చే పది పాయింట్ల కారణంగా నాన్ స్పౌజ్ టీచర్లకు అన్యాయం జరుగుతుందని అన్నారు. తమపై జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని తమకు న్యాయం జరిగేవరకు పోరాడుతూనే ఉంటామనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాన్ స్పౌస్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిత్ కుమార్, నాయకులు విశ్వాస్, బలిరాం, రవీంద్రచారి, రియాజ్, సురేష్, రామేశ్వర్, బాపురావ్, సంతోష్, నటేష్, విష్ణు, జగదీష్, మాన్ సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

- పెంబి జెడ్పీటీసీ జానుబాయి

నవతెలంగాణ-ఖానాపూర్

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. మంగళవారం ఆమె పుట్టినరోజును పురస్కరించుకొని ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఖానాపూర్ మండలంలోని సింగాపూర్ పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు. పక్కనే ఉన్న గోండుగూడలో గిరిజన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.గూడెంలో గిరిజనులు జెడ్పీటీసీని శాలువాతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు బస్‌పాస్‌ల అందజేత

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



విద్యార్థులకు జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్ మంగళవారం బస్‌పాస్‌లను అందజేశారు. మండలంలోని ముత్నూర్ జడ్పీ హై స్కూల్ పాఠశాలలో జెడ్పీ చైర్మెన్ మానవతా ధృక్పథంతో ఆదుకున్నారు. వివిధ గ్రామాల నుంచి కాలినడకన పాఠశాలకు వెళ్లే 40 మంది విద్యార్థులకు సంవత్సరం వరకు ఉచితంగా బస్సులో ప్రయాణించేలా పాసులను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ ప్రతి రోజూ ముత్నూర్, శంకర్‌గూడ, ఏమాయికుంట నుంచి ఎందరో పేద విద్యార్థులు కాలినడకన వెళుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని అన్నారు. వారిని ఆదుకోవాలనే ఉద్యేశంతో ఉచిత బస్‌పాస్‌లను అందజేశామని అన్నారు.

మీ సేవా నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పెంబి

అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని అధిక డబ్బులు వాసులు చేస్తున్న మీసేవా నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మంచికంటి లక్ష్మణ్ మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించి విచారణ చేపట్టి సదరు నిర్వాహకుడిపై చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

నవతెలంగాణ-దస్తురాబాద్

మండలంలోని లింగాపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ లలిత గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటిదని అన్నారు. బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయనిర్మల, మంగ, సావిత్రి, వజయ, రణుక, మౌనిక, సర్పంచ్ ఆకుల బాలవ్వ, ఎంపీటీసీ సరళ పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు వికలాంగుల మద్దతు

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మేముసైతం మద్దతుగా నిలుస్తామని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం దీక్షా శిబిరంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు మంగళవారం నాటికి 23వ రోజుకు చేరాయి. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేంత వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రికార్డు నమోదులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా



నవతెలంగాణ-తాంసి

ప్రతి గ్రామపంచాయతీకి సంబంధించిన అభివృద్ధి నిధులు చేపట్టిన పనులకు సంబంధించిన వివరాలు రికార్డు నమోదులో నిర్లక్ష్యం చేస్తే మీరే బాధ్యులవుతారని జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం కార్యదర్శుల రిలివేషన్ కార్యక్రమంలో భాగంగా ఈదుల్లా సవర్గాం పంచాయతీ కార్యాలయంలో జామిడి, గొట్కూరు, పాలోడి, గ్రామ పంచాయతీలకు సంబంధించిన జనాభా, జనన, మరణాలు, ఇల్లు ట్యాక్స్‌లు, కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ పేమెంట్, మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాలు హరితహారం మొక్కల పెంపకం, పంపిణీ, క్రీడా ప్రాంగణం, కంపోస్ట్ క్రిమిటోరియం బ్యాంక్ చెక్కులు పలు రికార్డులను తనిఖీ చేశారు. తనిఖీ చేసి చిన్న లోపాలను సరిచేసుకోవాలని అన్నారు. ఇకముందు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మండలంలో గత ఐదు సంవత్సరాలు కింద నూతనంగా కార్యదర్శులను ప్రభుత్వం నియమించడం జరిగిందని అన్నారు. గత నెల రోజుల కింద వారిని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించడం జరిగిందని అన్నారు. రిలికేషన్‌లో భాగంగా పంచాయతీకి సంబంధిన నిధులు ఖర్చులు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హరితహరంతో పాటు అన్ని రికార్డు బుక్‌లను పరిశీలించామని అన్నారు. రికార్డుల్లో పొందపర్చడంలో నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ ఉద్యోగులుగా మీరే బాధ్యులు అవుతారని అన్నారు. మీ పైనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామంలోని పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలంలో తగు జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. శ్మశాన వాటిక, హరితహారం, మొక్కలను డంపింగ్ యార్డ్, కంపోస్ట్ ఎరువులను హరిత వనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునేశ్వర్ భరత్, డీపీఓ శ్రీనివాస్, డీఎల్పీఓ ధర్మారాణి, ఎంపీఓ సుధీర్ రెడ్డి అయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్వప్న, సౌజన్య సంధ్యారాణి, అనిత ఉన్నారు.

పోడు పట్టాల పేరుతో గిరిజనులకు మోసం



నవతెలంగాణ-బోథ్

పోడు పట్టాలపేరుతో తెలంగాణ ప్రభుత్వం గిరిజనులను మోసం చేస్తోందని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు అడే గజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని గొల్లాపూర్, పార్డి(బి), గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులను మోసం చేసిందని, ఐదెకరాల పోడు భూమి ఉన్న రైతుకు ఒక ఎకరం, రెండు ఎకరాలు పట్టా మాత్రమే ఇచ్చిందని అన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.500లకు సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లకు రూ5లక్షల, ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ, చదువుకునే ఆడబిడ్డలకు ఎలక్ట్రికల్ స్కూటర్‌లు, అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పోతారెడ్డి, ప్రధాన కార్యదర్శి బత్తుల రమేష్, సొనాల పట్టణ అధ్యక్షులు చెట్లపెల్లి అనిల్, సీనియర్ నాయకులు గుడాల శేఖర్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నల్ల అరుణ, మండల అధ్యక్షురాలు అనితబాయి, రాజేష్, విజయ్ భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, బుక రాజేష్ పాల్గొన్నారు.

మహిళ సంఘాల అభివృద్ధికి కృషి

- మండల సమైఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ



నవతెలంగాణ-కుభీర్

మండలంలో ఉన్న ఆయా గ్రామాల్లోని మహిళ సంఘాల ద్వారా రుణాలు అందించి, వారికి అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, మండల సమైఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి భవనంలో మండల సమైఖ్య మహాజన సభ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా డీపీఎం వెంకటసాయి ప్రసాద్ హాజరై సమావేశం ప్రారంభించారు. ఈ సమావేశంలో మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన లావాదేవీల వివరాలను ఏపీఎం రమేష్ చదివి వినిపించారు. గత ఏడాదిలో మహిళ సంఘాలకు పంపిణీ చేసిన రుణాలు, ఖర్చుల వివరాలు ఈఏడాదిలో చేపట్టే పనులపై సమీక్ష చేసి అనంతరం నూతన మండల సమైఖ్య అధ్యక్షురాలును ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా లక్ష్మీ నిగ్వ, ఉపాధ్యక్షురాలుగా శోభ సాంగ్వి, కార్యదర్శిగా అనుసూయ కస్రా, సహా కార్యదర్శిగా రజిత కష్ట్, కోశాధికారిగా జ్యోతి హంపోలి, ఎంపికయ్యారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షురాలు లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న ఆయా గ్రామాల మహిళ సంఘాల అబివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమేష్ డీఎంజీ పోశెట్టి, సీసీలు దత్తాత్రి, సరస్వతి, సీను, భూమన్న సీఏలు మహిళ సంఘాల సభ్యులు ఉన్నారు.

గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పెంచాలి

- అర్హులైన వారందరికీ గృహలక్ష్మి మంజూరు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గృహలక్ష్మీ లబ్ధిదారులనుంచి దరఖాస్తుల స్వీకరణకు కేవలం మూడురోజుల గడువు ఇవ్వడం, ఆ గడువు కూడా గురువారంతో ముగిసి పోతుండటంతో అనేక మంది అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుల విషయం ఇప్పటికీ చాలామందికి తెలియక దరఖాస్తు కూడా చేసుకోలేదని తెలిపారు. దీనిలో క్యాస్ట్ సర్టిఫికెట్ అడగడంతో అందరివద్ద ఉండకపోవచ్చని పేర్కొన్నారు. వారు అన్ని రకాల ఆధారాలు తయారు చేసుకోవడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. లబ్ధిదారులకి దరఖాస్తు గడువు పెంచాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పథకం అమలు అయ్యేల వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆదిలాబాద్‌టౌన్ : గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు జగన్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఉంటే, మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి అందిస్తామని చెప్పి కేవలం 3 రోజుల సమయం మాత్రమే ఇచ్చి దరఖాస్తులు చేసుకోమనడం సరికాదన్నారు. వెంటనే గడువు తేదీని పెంచాలని అన్నారు



ఖానాపూర్ : గృహలక్ష్మి దరఖాస్తుల గడువును పొడగించాలని లంబాడా హక్కుల పోరాట సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద నాయక్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రసముల్లా అశోక్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 10వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించటంతో దీనికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు లేక అర్హులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. దీనికి దృష్టిలో ఉంచుకొని గడువును పెంచాలని డిమాండ్ చేశారు.

రైతులు కాండపు పూత పద్ధతి అవలంభించాలి

- వ్యవసాయ అధికారి గణేష్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రైతులు పత్తి సాగులో కాండపు పూత పద్ధతిని అవలంభించాలని వ్యవసాయ అధికారి రాథోడ్ గణేష్ సూచించారు. మంగళవారం మండలంలోని కేస్లాపూర్, దనోరా(కె), దర్మాసాగర్, దస్నాపూర్ తదితర గ్రామాల్లో పత్తి, సోయా తదితర పంటలను పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పత్తి పంటపై పెను బంక, రసం పీల్చే పురుగుల ఉధృతి అధికమైందన్నారు. దీని నివారణకు 1:4 నిష్పత్తిలో మోనో క్రోటోఫాస్ మందును పిచికారి చేయాలని అన్నారు. రైతులు అధిక మోతాదులో ఎరువులను వాడకూడదని అన్నారు. 20:20:0:13లో యూరియా ఉందని, దీనికి అదనంగా రైతులు యురియాను వాడటం మానుకోవాలని సూచించారు. రైతులు డీలర్ల సలహాలను పాటించి, ఆర్థికంగా మోస పోతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ సూచనలు సలహాలు పాటించి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఏఈఓ లతాభారతి ఉన్నారు.

గృహలక్ష్మి పథకానికి రూ.5లక్షల సాయం చేయాలి

నవతెలంగాణ-బోథ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలను మభ్యపెడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం కింద రూ.5లక్షల నుంచి రూ3లక్షలకు కుదించిందని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తు గడవు మూడు రోజులే ఇవ్వడం తీవ్ర ఆరోపణలకు తావిస్తోందని అన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మద్యం షాపులకు పది రోజులు సమయం ఇచ్చి, పేదల ఆత్మ గౌరవ చిహ్నం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి మూడు రోజులే సమయం ఇవ్వడం సరికాదన్నారు. రాష్ట్ర గృహలక్ష్మి పథకానికి అవసరమైన సిబ్బంది లేకుండానే ముందుకు వెళ్లడం కేవలం ఎన్నికల ఎత్తుగడ అని అన్నారు. ఈ సమయంలో ప్రజలను, అధికారులను గందరగోళంలో నెట్టి వేస్తుందని నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ గృహ లక్ష్మీ పథకానికి ఎవరి సొంత జాగాలో వారికి రూ.5లక్షల సాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దరఖాస్తు గడువు 15 రోజుల వరకు ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నార్నూర్



గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు స్వీకరిస్తునట్టు తహసీల్దార్ రాజలింగం పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణను కౌంటర్ ఏర్పాటు చేశారు. 62 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. 10తేదిలోపు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారి వెంట డీటీ జాదవ్ అమృత్ లాల్, ఆర్ఐ కవిత, నీలాబాయి ఉన్నారు.

తాంసి : మండల పరిధిలోని అర్హులైన తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్దిదారులు గృహలక్ష్మి పథకం కింద లబ్ధి పొందుటకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జి.లక్ష్మి, మండల ప్రజలను కోరారు. మంగళవారం మండలంలో 21 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. దరఖాస్తు ఈ నెల 10వ తేదీ వరకు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌లో సంబంధిత ధృవపత్రాలతో దరఖాస్తులు అందజేయాలని అన్నారు. మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని అన్నారు.

ప్రాజెక్టు గేట్లు ఎత్తిన యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలి

నవతెలంగాణ-కడెం



కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంలో సహకరించిన యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల వరదలకు కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో గేట్లు ఎత్తలేని పరిస్థితి ఎదురైంది. అటువంటి సమయంలో కడెం యువత దాదాపు 40 మంది యువకులు కడెం ప్రాజెక్టు నాలుగు వరద గేట్లను మాన్యువల్‌గా చేతులతో తిప్పుతూ గేట్లును ఎత్తారు. గేట్లు ఎత్తడంలో సహకరించిన అర్హులకు ప్రభుత్వం గుర్తించి, ప్రాజెక్టు మీద ఖాళీగా ఉన్న పోస్టులలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా ఆర్థిక సాయాన్ని అందించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అందించే లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇంటింటికి వెళ్లి అర్హులను గుర్తించి, సాయం అందించాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రఫిక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం గత కొన్ని రోజుల కింద అర్హులైన మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించేందుకు ప్రకటన జారీ చేసిందని పేర్కొన్నారు. ఇందులో ఎలాంటి నిబంధనలకు తావు లేకుండా, అర్హులైన ప్రతి ఒకరిని ఆదుకోవాలని కోరారు.

పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల విక్రయం

నవతెలంగాణ-భైంసా

ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా అన్ని తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలను విక్రయించనున్నట్టు భైంసా సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సుష్మిత బెనర్జీ తెలిపారు. రూ.25 విలువ గల 20-30 అంగుళాలు కలిగిన జాతీయ జెండాలు అన్ని తపాలా కార్యాలయాల్లో ఈ రోజు నుంచి విక్రయానికి అందుబాటులో ఉన్నట్టు పేర్కొన్నారు. ఆగస్టు 12వ తేదీ వరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఈపోస్టాఫీస్.గావ్.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా కొనుగోలు చేయవచ్చని అన్నారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వినియోగదారులకు తపాలా బట్వాడా సిబ్బంది ద్వారా జాతీయ జెండాలు అందిస్తామని తెలియజేశారు. ఈ సదావకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలోని కుమురం భీమ్ విగ్రహం వద్ద బుధవారం నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు సార్మేడి భీంరావు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని భగత్ సింగ్ చౌక్ నుంచి బస్టాండ్‌లోని కుమురం భీమ్ విగ్రహం వరకు ఆదివాసీ సాంప్రదాయలతో భారీ ర్యాలీ ఉంటుందని అన్నారు. ఆదివాసీ గ్రామాల పటేల్‌లు, దేవరీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుడుం దెబ్బ జిల్లా సలహాదారుడు రామేల్లి భోజన్న, తుడుం దెబ్బ మండల కార్యదర్శి పంద్రం శంకర్, ప్రచార కార్యదర్శి దుర్వ విశ్వేశ్వర్, నాయకులు పంద్రం సోనేరావు, కనక అమృత్, శంకర్, తొడసం గోపాల్, పటేల్ దుర్వ గంగాధర్, మనోహర్ ఉయిక భీంరావ్ పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండల కేంద్రంలో బీజేపీ జిల్లా నాయకులు మెడిసమ్మె రాజు, మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆజాది కా అమృతోత్సవ్‌లో భాగంగా మేరా మీట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామన ప్రారంభించాలని అన్నారు. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన ఆర్మీ కుటుంబాలను సన్మానించాలని తీర్మానించారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని 13, 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు దీనిని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, బీజేపీ మండల అధ్యక్షులు పొలస గోవర్ధన్, ఉపాధ్యక్షుడు గుడ్ల రంజిత్, ప్రధాన కార్యదర్శి రాజు, మునిపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ రవి, నాయకులు భూమేష్, ప్రదీప్ రాజు, గంగాధర్, శ్రీను, హరీష్, రఘు, రాజేశ్వర్, నాగుల లింగం, మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వప్న పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
బుధవారం 09 ఆగస్టు 2023

భవిత సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని భవిత కేంద్రంలలో 0-18 వయస్సు గల దివ్యంగా పిల్లలు సేవలను వినియోగించుకోవాలని ఎంఈఓ ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భవిత కేంద్రంలో చదువుతోపాటు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలలో బుధవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాంపులో నాడీ వ్యవస్థ లోపము ఆర్థోపెడిక్ సమస్యలు గల పిల్లలు ఫిజియథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. తాండూరు మండల పరిసర ప్రాంతాల్లోని పిల్లలకు భవిత సెంటర్‌కు తీసుకువచ్చే పిల్లల తల్లిదండ్రులకు రవాణా బత్యం చెల్లించబడుతుందని తెలిపారు. ఇతర వివరాలకు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సతీష్ 9573782992,9014782539 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

కాలుష్య నివారణకు మొక్కలు పెంచాలి

నవతెలంగాణ-కౌటాల



వాతావరణ కాలుష్య నివారణ కావాలంటే ఇంటింటికి మొక్కలు పెంచాలని సీఐ సాదిక్‌పాషా అన్నారు. కౌటాల పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఎస్సై మధూకర్‌తో కలిసి వంద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను పిలిపించి వారితో కలిసి వంద మొక్కలు ఒకేసారి నాటారు. అదేవిధంగా విద్యార్థులకు సీఐ మీమీ గ్రామాల్లో ప్రతి ఒక్కరు మీతో పాటు ఇంటింటికి మొక్కలు నాటించడానికి అవగాహన కల్పించాలని వారికి సూచించారు.

102 అంబులెన్స్ వాహనం ప్రారంభం

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి అమ్మఒడి కింద వచ్చిన 102 అంబులెన్స్ నూతన వాహనాన్ని వైద్యాధికారిణి నేహాతస్లీమా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకేంద్రానికి వచ్చిన నూతన అంబులెన్స్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్ఓ అనార్తి, స్టాఫ్ నర్సులు శిరీష, విజయ, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టు పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో నూతన అమ్మఒడి(102) అంబులెన్స్‌ను డాక్టర్ అవినాష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ గర్భిణుల కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అమ్మఒడి(102) అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలందరు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌టీ దిలీప్, సిబ్బంది ఆయేషా, స్వరూప పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి

నవతెలంగాణ - హాజీపూర్

రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని మండల వ్యవసాయాధికారి మార్గం రజిత అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కల్ల గ్రామంలోని పంట పొలాలను సందర్శించి రైతులకు వరిలో అధిక దిగుబడుల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. వరిలో ఫాస్ఫేట్ సాల్యుబిలైజింగ్ బాక్టీరియా (పీఎస్‌బీ)ఎలా వాడాలో వివరించారు. దీని వల్ల భూమిలో లభ్యంకాని బాక్టీరియాను అందుకొని సూక్ష్మజీవులు మొక్కకి భాస్వరం తీసుకునే విధంగా తోడ్పడతాయని పేర్కొన్నారు. ఫలితంగా డీఏపీ వాడకం తగ్గించడానికి వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనీషా పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై కళా బృందం ప్రదర్శన

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని కమాన గ్రామంలో సీజనల్ వ్యాధులపై మంగళవారం కళాకారుల బృందం ఆటపాటల ద్వారా అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెందూర్ పవన్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా చూడాలని, చెత్తాచెదారం ఉన్నట్లయితే దోమలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల డెంగ్యూ, మలేరియా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మనోహర్, మాజీ ఎంపీటీసీ గొల్ల, ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, ఏఎన్ఎం పుష్పలత, ఆశావర్కర్‌లు సారిక, గీత, వైద్యసిబ్బంది, కళాకారుల బృందం మారుతి, పవార్ మోహన్‌నాయక్, పురుషోత్తం, వెన్నెల, రాములు, రామయ్య పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-కౌటాల

పశువులకు టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో ఆవులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. అనంతరం రైతులకు అవగాహన కల్పిస్తూ పశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వ్యాధులు సోకిన తనకు సమాచారం అందిస్తే తాను ఇంటికొచ్చి ఉచితంగా వైద్యం చేస్తానని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉర్వత్ జీజాబాయి, వైద్యసిబ్బంది సందీప్, రాజన్న, భిక్షపతి, ప్రసాద్, శోభన్ పాల్గొన్నారు.

పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని మర్తిడి గ్రామ శివారులో పత్తి పంటలను ఏడీఏ రాజులనాయుడు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పంట త్వరగా కోలుకోవడానికి 19.19.19 10 గ్రాములు, మల్టీ కే 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు లీటరు కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని, చీడపీడల ఉధృతి పెరగకుండా ఉండడానికి కార్బండిజమ్ 2.5 గ్రాములు, మాంకోజెబ్ లేదా పిప్రోనిల్ రెండు ఎంఎల్ మందును లీటరు నీటిలోఓ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ మారుతి పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కోసం అర్హులైన మహిళలు, వితంతువులు ఈ నెల పదో తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వంత స్థలం ఉండి, ఇల్లు లేని వారు ఈ పథకానికి అర్హులని, వీరికి ప్రభుత్వం రూ. 3 లక్షల సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. దరఖాస్తు మహిళ పేరుతో ఉండాలని, తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉండాలని, ఆధార్‌కార్డు లేదా ఓటరు కార్డు, కుల, ఆదాయ, ఇంటికి సంబంధించిన పత్రాలు. వికలాంగులు అయితే సదరన్ ధృవీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం జిరాక్స్‌కాపీతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలి

గృహలక్ష్మి పథకం ఇండ్ల మంజూరు దరఖాస్తు తేదీ గడువును పొడిగించాలని సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి ముంజం ఆనంద్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఇండ్ల మంజూరు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కాని పదో తేదీ వరకే దరఖాస్తు చేసుకోవాలని అనడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం దరఖాస్తు చేయాలంటే ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు అవసరమని, అవి అందుబాటులో లేని వారు గడువులోగా దరఖాస్తు చేసుకునే పరిస్థితి లేనందున గడువుపెంచాలని కోరారు.

వాంకిడి : కలెక్టర్ ఆదేశాల మేరకు గృహలక్ష్మి దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లబ్ధిదారులు ఈ నెల 10వ తేదీలోపు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు దారులు దరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఓటర్ ఐడీకార్డు, ఇంకమ్ సర్టిఫికేట్, కాస్ట్ సర్టిఫికేట్, బ్యాంకు ఖాతా, భూమి యొక్క పత్రాలు దరఖాస్తు ఫారంతో జతపరిచి ఇవ్వాలని ఆయన తెలిపారు.

జన్నారం : ప్రభుత్వం పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి గృహలక్ష్మి పథకంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సందర్భంలో, మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది దరఖాస్తులను స్వీకరించారు. గృహ లక్ష్మీ పథకానికి సమయం ఈ నెల 10 చివరి గడువు కావడంతో అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మండల కేంద్రానికి రావడంతో మండల కేంద్రంలో అన్ని ఆన్‌లైన్ కేంద్రాలు జిరాక్స్ సెంటర్లు తో క్కిరిసిపోయాయి. గ్రామాల్లో నుంచి వచ్చిన నిరుపేద మహిళలు కొందరికి సరైన ధృవపత్రాలు లేకపోవడంతో వారిని అధికారులు తిప్పి పంపారు.

నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్
- 48 గంటల నిరసనలో భాగంగా ఎంపీహెచ్‌ఏల వంటావార్పు



నవతెలంగాణ-హాజీపూర్

వైద్య ఆరోగ్య శాఖలో నోటిఫికేషన్ రద్దు చేసి ఎంపీ హెచ్ఏలను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద మంగళవారం నిరసన కార్యక్రమంలో భాగంగా వంట వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏండ్లు గడుస్తున్న కానీ కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోలేదని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు నీటి మూటాలుగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు పెంచక పోవడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచాలన్నారు. లేకుంటే ఆందోళన పోరాటాలు ఉధ్రతం చేస్తామన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు, మంజుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీహెచ్ఏ(ఎఫ్) పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ 2/2023ను విడుదల చేసిందని 1520 పోస్టులు భర్తీ చేయబోతున్నారని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులు కూడా పరీక్ష రాసి, మెరిట్ వస్తే సెలెక్ట్ అయ్యే పరిస్థితి ఉందన్నారు. సర్వీస్‌కు 20 మార్కులు వేయిటేజ్ ఇచ్చిన ప్రయోజనం లేదని, గత 20 ఏండ్లుగా పని చేస్తున్నారన్నారు. గతంలో వీరంతా డీఎస్సీ ద్వారా రూల్ అఫ్ రిజర్వేషన్, రోస్టర్, మెరిట్ ప్రకారం ఎంపికై పని చేస్తున్నారని గుర్తు చేశారు. మళ్ళీ పరీక్ష రాయమనడం అన్యాయం అన్నారు. ఇప్పటికే చాలా మందికి ఏజ్ బార్ అయ్యిందనీ తెలిపారు. విరిని కాళీ పోస్టులలో సీనియరిటి ప్రకారం రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. అలాగే జీతభత్యాలు, ఇతర సమస్యలు చాలా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల, తిరుమల ఆదిలక్ష్మి, అక్తర్, సరోజ, మంగ, పద్మ సత్యవతి, స్వప్న, సులోచన పాల్గొన్నారు.

చలో కోరుట్ల పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలో మంగళవారం పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ నెల 13న కోరుట్లలో నిర్వహించనున్న పద్మశాలి ఆత్మ గౌరవ సభ చలో కోరుట్ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. కోరుట్లలో నిర్వహించే పద్మశాలి సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ చిలగాని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి ఆవిడప్పు వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ ఆడెపు లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు అంజన్న, మండల నాయకులు దోమల భాస్కర్, అయ్యోరి రవీందర్, దూష పరశు రాం, వోడాల రమేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ద్వారా మురికి నీరు సరఫరా

నవతెలంగాణ-తాండూర్

తాండూరు మండలానికి మిషన్ భగీరథ ద్వారా అందించే శుద్ధ జలం నీరు మలినాలతో సరఫరా అవుతోందని తాండూర్ వార్డు సభ్యుడు తిరుపతి తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం అధికారుల అలసత్వం వల్ల నీరుగారి పోతోందని తెలిపారు. అధిక వర్షాల వల్ల కుళాయి నీళ్ల మొరికిగా వస్తుంటే మిషన్ భగీరథ నీళ్ల సైతం మురికి నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురికి నీళ్ల తాగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. అధికారులు స్పందించి మంచినీరు సరఫరా చేయాల్సిందిగా ఆయన కోరారు

గద్దర్ మృతి పీడిత వర్గాలకు తీరని లోటు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ మరణం సమాజానికి తీరని లోటని డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ సంఘాల నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో గద్దర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతరానికి గద్దర్ ఒక ఆదర్శమని, ఆయన ప్రజా గొంతుకై ఎన్నెన్నో పాటలు పాడి ప్రజలను సంఘటితం చేసి అనేక పోరాటాలలో పాల్గొని, ప్రజల్లో విప్లవ చైతన్య దొరల గడిలు తెంపి తన పాటలతో విప్లవం సృష్టించిన మహా వీరుడన్నారు. గద్దర్ ఆశయాలను నేటి యువత కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గేడం టీకానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్ కిరణ్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : పట్టణ పరిధిలోని వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో అమరుడు ప్రజా గాయకుడు గద్దర్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు అక్బర్ అలీ మాట్లాడుతూ వారి పోరాటాలు త్యాగాలు గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల వేజ్ బోర్డు సమ్మెల్లో తెలంగాణ పోరాటంలో స్తబ్దత ఏర్పడినప్పుడు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం ద్వారా మణుగూరు నుండి గొలేటి వరకూ గని గని తిరిగి ఉద్యమం ఉపందుకునే విధంగా చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమం తొలి మలి దశలో తన పాత్ర తెలంగాణ సాధనలో ఆయన పోరాటం చేయడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, ఆర్‌కేపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గోవిందుల రమేష్, ఆర్‌కె ఓసిపి పిట్ కార్యదర్శి ఏ. ఆంజనేయులు, మైనింగ్ ఇన్‌ఛార్జి వి.రాజేశ్వరరావు, ఆర్‌కె1ఏ పిట్ కార్య దర్శి సురమల్ల వినయ్ కుమార్ పాల్గొన్నారు.

నస్పూర్ : శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో చైతన్య యూత్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం, మాజీ వైస్ ఎంపీపీ పానగంటి సత్తయ్యల ఆధ్వర్యంలో మంగళవారం గద్దర్ సంతాప సభ నిర్వహించారు. ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో అన్ని గనులు, డిపార్టెంట్లలో గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కోల్‌బెల్ట్ సీనియర్ రిపోర్టర్ ఎండీ మునీర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షులు అన్నయ్య, మల్లారెడ్డి, సంతాప సభ నిర్వాహకులు టీబీజీకేస్ బ్రాంచి కార్యదర్శి పానగంటి సత్తయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కే శంకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆక్కూరి సుబ్బయ్య పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-మందమర్రి

ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని రెడ్డి చరణ్ పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేసారు. మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ రూ.5000 కోట్లు పెండింగులో ఉండటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రయివేటు కళాశాలల యాజమాన్యం ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మందమర్రి మండల అధ్యక్షులు శ్యామ్, సభ్యులు ఆసీస్, రాజేష్, బిట్టు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో రూపొందించిన ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే స్వీకరించడం జరుగుతుందని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి ఓటరు జాబితాపై సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, ఇట్టి జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 21వ తేదీ నుండి సెప్టెంబరు 19వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 4వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో స్పష్టమైన



ఓటరు జాబితా రూపొందించేలా తగు సూచనలు సలహాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కదం సురేష్, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో తల్లిపాల వారోత్సవం

నవతెలంగాణ-తాండూర్

మాదారం సూపర్‌వైజర్ మమత మంగళవారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామం నర్సాపూర్‌లో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. గిరిజనులైన బాలింతలకు, గర్భిణీలకు మహిళలకు తల్లిపాల ఔనత్యాన్ని తెలియజేశారు. తల్లి శిశువుకు పాలిచ్చేటప్పుడు సుచి శుభ్రత పాటించాలని తెలిపారు. తల్లిపాలు శిశువు మానసికంగా శారీరకంగా ఎదుగుదలకు దోహదం చేస్తాయన్నారు. గర్భిణీ సమయంలో తల్లి పౌష్టికాహారాన్ని తీసుకొన్నట్లయితే సమృద్ధిగా పాలు లభిస్తాయని తెలిపారు. బాలింతల సంరక్షణలో కుటుంబ సభ్యుల సహకారం శిశువు ఎదుగుదలకు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. 15 మంది పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగుబాయ్, అంగన్‌వాడీ టీచర్లు జమున, లక్ష్మీ, సీత, కరుణ, తిరుమలేశ్వరి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మహా ధర్నాలను విజయవంతం చేయండి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రేపు, ఎల్లుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నాలను జిల్లాలోని కార్మిక వర్గం అంతా పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్, బీఆర్ఎస్ కేవీ నాయకులు నగేష్‌లు అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రయివేటీకరణ ఏత్తివేయాలని కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి ఈఎస్ఐ, పీఎఫ్ బోనస్, గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని, 2019 మోటార్ వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలని, 2020 ఎలక్ట్రికల్ బిల్లును కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ పాల్గొన్నారు.

మద్యం దుఖానాల దరఖాస్తులకు 8 రోజులే గడువు

నవతెలంగాణ-అసిఫాబాద్



మద్యం దుకాణాలకు టెండర్లు సమర్పించడానికి కేవలం ఎనిమిది రోజులు మాత్రమే ఉందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ అన్నారు. జిల్లాలో మొత్తం 32 మద్యం దుకాణాల నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ ను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందని పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మద్యం దుకాణాలకు సంబంధించిన టెండర్లు సమర్పించడానికి ఈ నెల 18 చివరి తేదీ అని గుర్తు చేశారు. 13న ఆదివారం, 15 స్వతంత్ర్య దినోత్సవం సెలవు దినాలు ఫోను 8 రోజులే మిగిలి ఉంటుందని, ఇట్టి విషయాన్ని వ్యాపారులు గమనించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చివర్లో ఉండే రద్దీని దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు ముందుగానే తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అనంతరం ఎక్సైజ్ సీఐ మోసిన్ ఆలీ మాట్లాడుతూ ఎన్నికలు ఉన్నందున ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే వివిధ జిల్లాల నుంచి ఉత్సాహవంతులు తమ కార్యాలయంలో సంప్రదించి సమాచారం తీసుకుంటున్నారని తెలిపారు. ప్రతిసారి చివరి రోజుల్లో ఎక్కువమంది తమ దరఖాస్తులు సమర్పిస్తారని, దానివల్ల దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దరఖాస్తులో తప్పో ప్పులు ఉన్నట్లయితే ముందుగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వాటిని సరిదిద్దుకొని టెండర్ వేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అదే చివరి రోజు దరఖాస్తు చేసేవారికి దరఖాస్తుల్లో ఏమైనా పొరపాట్లు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోతారని తెలిపారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ సీఐ ఎస్సై విజయలక్ష్మి పాల్గొన్నారు.

బెజ్జూర్ సర్పంచ్‌గా అన్సర్‌హుస్సేన్

నవతెలంగాణ-బెజ్జూర్

బెజ్జూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా అన్సర్‌హుస్సేన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నిధుల దుర్వినియోగంపై సస్పెండ్ కాగా దీనిని చాలెంజ్ చేస్తూ హైకోర్టులో అపిల్ చేసుకున్నాడు. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ ఆదేశాల మేరకు బెజ్జూర్ సర్పంచ్‌గా అన్సర్‌హుస్సేన్‌కు బాధ్యతలు అప్పగించినట్టు ఎంపీఓ రమేష్‌రెడ్డి తెలిపారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అన్సర్‌హుస్సేన్‌కు యువకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరాలకు స్పందన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలకు స్పందన లభించింది. స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 18 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఆరుగురికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి లయన్స్ క్లబ్, బెల్లంపల్లి వారి సహకారంతో ఆపరేషన్లు చేయించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్-అనిత తెలిపారు. ప్రతీ మంగళవారం నిర్వహించే ఈ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. స్థానిక ప్రజాలైఫ్‌కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 24 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 14 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరికి విడతల వారీగా ఆపరేషన్లు చేయించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. కంటి శుక్లాలు ఉన్న వారు, కంటి చూపు మందగించిన వారు ప్రతీ మంగళవారం నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.